మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# గొల్ల కురుమలకు సర్కార్ అండ.. కులవృత్తులకు సర్కార్ చేయూత..!

**రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రాజాపూర్, బాలానగర్ మండలాలకు గొర్రెల యూనిట్లు పంపిణీ**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్ 09 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులకు చేయూతనందిస్తుందని, అందులో భాగంగానే గొల్ల కురుమలను ఆర్థికంగా ఆదుకునేందుకు సబ్సిడిపై గొర్రెల పంపణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. రెండోవిడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గలో రూ. 72 కోట్లతో 4,119 మంది లబ్దిదారులకు 86,489 గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాజాపూర్ మండలానికి 12 యూనిట్లు, బాలానగర్ మండలానికి 12 యూనిట్లు శుక్రవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృత్తులను ప్రోత్సహించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఆలోచనల నుంచి రూపొందించినదే గొర్రెల యూనిట్ల పంపిణీ కార్యక్రమం అని పేర్కొన్నారు. గొర్రెల పెంపకం వృత్తిగా జీవనం సాగిస్తున్న గొల్ల, కురుమలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలనే ఆలోచనతో ఈ పథకానికి స్వయంగా ముఖ్యమంత్రే రూపకల్పన చేశారన్నారు. మొదటి విడతలో నియోజకవర్గంలో రూ. 50 కోట్లతో 4037 మంది లబ్దిదారులకు 84,777 గొర్రెలను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



గొర్రె పిల్లలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## సర్కార్ దవాఖానాలోనే నాణ్యమైన వైద్యం...

**- ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం.. ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**అచ్చంపేట,జూన్ 09 ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రిలో నాణ్యమైన వైద్యాన్ని అందించి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకే ప్రభుత్వం ప్రతి నియో జకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించిందని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఆసుపత్రికి వస్తే ఇరుకుగా ఉండేదని, 100 పడకల ఆసుపత్రి నిర్మించడంతో ఆసుపత్రి విశాలంగా ఉండటంతో వైద్యం అందుబాటులో ఉందని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. పెద్దకొత్తపల్లి మండలం మారేడు, మనుదిన్నె గ్రామానికి చెందిన మహిళ డయాలసిస్‌తో బాధపడుతూ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స తీసుకోవడం ఒక కొత్త పరిణామంగా భావిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఇతర ప్రాంతాల వారు కూడా అచ్చంపేటలోని 100 పడకల ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై జిల్లా వ్యాప్తంగా కళాజాత ద్వారా అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. వైద్యులను ఎవ్వరైన ఇబ్బందులకు గురి చేస్తే వైద్యులకు తోడుగా ఉంటానని భరోసానిచ్చారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లాఅధ్యక్షులు పోకలమనోహర్,ప్రజాప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



డయాలసిస్ బాధితురాలిని పరామర్శిస్తున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## లబ్ధిదారులకు రూ.లక్ష ఆర్థిక సహాయం..

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 09 ప్రభాతవార్త :** అర్హులైన లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రూ.లక్ష ఆర్థికసహాయం అందుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం తెలంగాణ సంక్షేమ సంబరాలు లబ్దిదారులతో చేపట్టిన కార్యక్రమం జిల్లా కేంద్రంలోని జిపి శెట్టి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డితో కలిసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 21 రోజులపాటు తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలలో నిర్వహించిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించడానికి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సంక్షేమ సంబరాలలో 650 కళ్యాణలక్ష్మి, 34 ఇంటి స్థలాలు, 12 యూనిట్ల గొర్రెల పంపిణీ, బిసి కులవృత్తి నలుగురికి పంపిణీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తుల వారిని అభివృద్ధి చేసేందుకుగాను ఒకలక్ష అందజేస్తుందని ఆన్‌లైన్‌లో వారి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోని అమలవుతున్నాయని దీనికి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సంక్షేమ సంబరాలలో కళ్యాణలక్ష్మి చెక్కులు, ఇల్లులేని వారికి ఇంటి ప్లాట్లు గొర్రెల పంపిణీ ఇంకా సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. నారాయణపేట జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి అధికారులు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి కుటుంబంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 4 వేల ఇళ్లు పట్టాలిస్తున్నట్లు తెలిపారు. దామరగిద్ద మండలంలో 34 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు తెలిపారు. నారాయణపేట జిల్లాలో 47376 మంది పెన్షన్‌దారులకు రూ. 6072 నిధులు ప్రతిఏటా ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు సంక్షేమ పథకాల చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్స్, ఇండ్ల పట్టాలు, షాదీముబారక్ కళ్యాణ్‌లక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, మున్సిపల్ చైర్‌పర్సన్, ఎంపిపి, మార్కెట్ చైర్మన్, జిల్లా రైతుబంధు ప్రెసిడెంట్, జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, లబ్దిదారులు పాల్గొన్నారు.




కళ్యాణలక్ష్మి, ప్లాట్లు, గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కలెక్టర్

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం..!

**-దేవరకద్రలో లబ్దిదారులకు చెక్కులు,ఇళ్ళపట్టాల అందజేసిన ఎమ్మెల్యే**

**దేవరకద్ర,జూన్ 09 ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డులో శుక్రవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలతో భాగంగా లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి జడ్పీచైర్మెన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిషలు పాటుపడుతుందన్నారు.ఈ సందర్భంగా అడ్డాకుల, భూతుప్పూర్,మూసాపేట,కౌకుంట్ల మండలాలకు చెందిన దాదాపు 104 మంది లబ్దిదారులకు రూ.కోటి 4లక్షల 12వేల 64 రూపాయల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆల అందజేశారు.

**ఇళ్ళ పట్టాల పంపిణీ..** దేవరకద్ర మండలం అజిలాపూర్‌కు చెందిన 32 మంది లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలను ఎమ్మెల్యే ఆల అందజేశారు.అలాగే దేవరకద్ర నియోజకవర్గంలోని 4గురు బిసి కులవృత్తుల వారికి ఒక్కొక్కరికి లక్ష చొప్పున ఆర్థికసహాయాన్ని - మిగతా2లో..



బిసి కులవృత్తుల వారికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

**మనిషి పుట్టినప్పటి నుంచి గిట్టే వరకు వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ**
**కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చింది కెసిఆర్ ప్రభుత్వం**
**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్ 09 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని శిల్పారామంలో నిర్వహించి మహబూబ్‌నగర్ నియోజకవర్గస్థాయి సంక్షేమ సంబరాలలో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి 540 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు 5 కోట్ల 40 లక్షల 62 వేల 640 రూపాయల చెక్కును పంపిణీ చేశారు. బ్యాంకుల అనుసందానంతో 21 మహిళా సనయం సహాయ సంఘాలకు రూ.కోటి 14 లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఒక్కొక్కటి లక్ష డెబ్బైఐదు వేల రూపాయల విలువ చేసే 18 గొర్రెల యూనిట్లను రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం కింద పంపిణీ చేశారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులపై ఆధారపడే బిసి కులాలకు ఆర్థిక అభివృద్ధి చేకూర్చే పథకాన్ని శుక్రవారం నుండి ప్రారంభించగా, ఆ పథకం కింద 5 మంది లబ్దిదారులకు లక్ష రూపాయలను 100శాతం సబ్సిడి చెక్కులను అందజేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా 52 మంది లబ్దిదారులకు చెక్కులను అందించగా, అందులో 38 మందికి లక్ష రూపాయల చొప్పున, 14 మందికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఇదేకాక కులాంతర వివాహం చేసుకున్న ఒకరికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. 144 మంది లబ్దిదారులకు సాంఘిక సంక్షేమ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ 70 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వాలు 200 రూపాయల పెన్షన్లు సైతం అక్రమంగా ఇవ్వలేదని, అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెల రూ. 2 వేల పెన్షన్ ఇచ్చి పేదలలో భరోసాను కల్పించామని అన్నారు. అతిపేద కులాలు, వృత్తులు చేసుకునే వారికి, కుల వృత్తులపై ఆధారపడి జీవించే బిసిలకు లక్ష రూపాయల చొప్పున తిరిగి రూపాయి కూడా చెల్లించకుండా 100 శాతం సబ్సిడితో ఏర్పాటు చేసిన బిసి కులాల సంక్షేమ పథకం కింద శుక్రవారం నుండే రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామని, మహబూబ్‌నగర్‌లో 5 మందికి ఈ పథకం కింద చెక్కులు అందించామని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు, మతాలు వర్గాల సంక్షేమంలో భాగంగా మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ఏదో ఒక రకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పాటు కెసిఆర్ కిట్, రైతుబంధు, రైతుభీమా, పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు ఇస్తున్నామని,గ్రామాలలో స్మశాన వాటికలు, హరితహారం కింద మొక్కల పెంపకం, పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్లు ప్రతి ఊరికి ట్రాక్టర్ వంటివి ఏర్పాటు చేశామని, అలాగే ఆయా కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా చేతివృత్తులు, కుల వృత్తులకు చేయూతనిచ్చామని, మత్స్య కార్మికులకు వలలు ఇతర సబ్సిడి పథకాలు అందించామని, చెరువులలో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేశామని, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ, దళితులకు దళితబంధు కింద పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

మహబూబ్‌నగర్ సమీపంలోని దివిటిపల్లి ఐటి కారిడార్‌లో రానున్న కాలంలో అనేక పెద్ద కంపెనీలు వచ్చి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని, మహబూబ్‌నగర్‌ను ఇంకా మరింత అభివృద్ధి చేస్తామని, ప్రజా ప్రతినిధులు, అధికారులందరు ఒక బృందంగా ఏర్పడి లబ్దిదారులకు ప్రభుత్వం తరపున వచ్చే అన్ని రకాల లబ్దిని సకాలంలో అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 9 ఏళ్లలో అనేక సంక్షేమ ఫలాలు పొందినవారు ఎంతో మంది ఉన్నారని అన్నారు. సంక్షేమ సంబరాల్లో భాగంగా 54 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ కింద 52 మందికి ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ కింద 18 మందికి గొర్రెల పంపిణీ, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఇంటి పట్టాల పంపిణీ వంటివి అందజేయడం జరిగిందని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసిలకు ఆయా పథకాల కింద లబ్దిదారులకు మేలు చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్,మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, ఎంపిపి సుధాశ్రీ, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి మధుసూదన్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, మైనార్టీ సంక్షేమ అధికారి టైటస్ పాల్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి యాదయ్య, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మంత్రికి గొర్రె పిల్లను బహూకరించిన గొల్లకురుమ,యాదవ సోదరులు



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



బీసీ కులవృత్తులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందజేస్తున్న మంత్రి

## దశాబ్ది ఉత్సవాల భాగంగా సంక్షేమ సంబరాలు..

**గొల్ల కురువ సోదరులకు**
**గొర్రెలు పంపిణీ చేసిన ఏకైక నాయకుడు కెసిఆర్**
**బిసి కులవృత్తులు చేసే వారికి లక్ష రూపాయల**
**పథకాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్,ఎమ్మెల్యే, కలెక్టర్**
**పేదవారికి ఇళ్లపట్టాలు అందజేసిన ఎమ్మెల్యే, కలెక్టర్**
**పేదవారికి ఇళ్ల పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే**
**మహిళా సంఘాలకు**
**రూ.5కోట్ల 17 లక్షల బ్యాంక్ చెక్కు అందజేత**
**డిఆర్‌డిఎ ద్వారా లబ్దిదారులకు వాహనాలు పంపిణీ**
**కెటిదొడ్డి నియోజకవర్గంలో సీఎం**
**సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే**

**గద్వాల ప్రతినిధి,జూన్ 09 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని సిఎస్‌ఐ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జడ్పీ చైర్‌పర్సన్ సరిత హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలకు సంక్షేమ సంబరాలు పురస్కరించుకుని అనేక సంక్షేమ పథకాలను బిసిలకు లక్ష రూపాయలు గొల్ల కురువ కులస్తులు గొర్రెలు, పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు, కళ్యాణలక్ష్మి పథకం చెక్కులు లబ్దిదారులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రాణాలను పణంగా పెట్టి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం జరిగింది. కష్టాలతో మొదలైన రాష్ట్ర ప్రగతి నేడు రాత్రి రాష్ట్రం మనవైపు చూసేలా అన్ని రంగాలలో ఎన్నో మైలురాళ్లను అధిగమించి దేశం గర్వించే స్థాయికి ఎదిగింది. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన చంద్రశేఖర్‌రావుకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని గతంలో 60 సంవత్సరాలకు పైగా పాలించిన నాయకులు ముఖ్యమంత్రి,ప్రధానులు ఎవరికిరాని ఆలోచన నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల ఆశాజ్యోతి కెసి ఆర్ పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ముఖ్యంగా మహిళల కోసం కళ్యాణం చేసుకునే వారికి కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం - మిగతా2లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## సంక్షేమంలో దేశానికే ఆదర్శం... మన తెలంగాణ..!

**- పేద ప్రజల పాలిట దేవుడు సీఎం కేసీఆర్... - పార్లమెంట్ సభ్యులు ఎంపీ రాములు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 09 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ పాలనలో, సంక్షేమంలో స్వర్ణయు గమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు కొనియాడారు. వృద్ధులు, వికలాంగులు, వితంతవులు, దళితుల ఆత్మగౌరవాన్ని సీఎం కేసీఆర్ పెంచారని, పేద ప్రజల పాలిట దేవుడు సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు హజరై ఎంపీ నిధులతో 10 మంది దివ్యాంగులకు రూ. 7.92లక్షలతో ద్విచక్ర వాహనాలను జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి, జిల్లా ఎస్పీ కె.మనోహర్, అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్‌తో కలిసి ఎంపీ రాములు దివ్యాంగులకు పంపిణీ చేశారు. దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో పార్లమెంట్ రాజ్యసభల్లో 900కు పైగా ఎంపీలు ఉన్నారని, ప్రతి ఎంపీకీ రూ.5కోట్లు నిధులు ఉంటాయన్నారు. తొమ్మిదేండ్లలో రాష్ట్రాన్ని చూస్తే మిగతా2లో..



దివ్యాంగులకు స్కూటీలు అందజేస్తున్న ఎంపీ రాములు

## బీఆర్‌ఎస్ సంక్షేమ ప్రభుత్వం..

**- సబ్బండ వర్గాలకు పథకాలు అమలు.. - సంక్షేమ సంబురాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**
**- బీసీ వార్గలకు రూ.లక్ష ఆర్థికసాయం అందజేత**




సంక్షేమ సంబురాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్9, ప్రభాతవార్త :** బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, సబ్బండ వర్గాలకు ఆదుకుంటున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని చంద్రగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంక్షేమ సంబురాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. జడ్చర్ల నియోజకవర్గంలో 88,591 మంది రైతులకు రూ.900కోట్ల76లక్షల రైతుబంధు డబ్బులు అందజేసినట్లు తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కింద 8550 కుటుంబాలకు రూ.73.08కోట్లు పంపిణీ చేసి ఆడబిడ్డల తల్లిదండ్రులకు అండగా నిలిచామన్నారు. ఇలా ఒక్కటే మిటీ, కేసీఆర్ కిట్, గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, రైతబీమా, దళితబంధు, ఆసరా పింఛన్లు, కులవృత్తులకు చేయూత అన్ని వర్గాలకు సర్కార్ అండగా నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ఏ ఒక్క వర్గానికి మేలు చేయలేదని, చెరువులకు నిర్వీర్యం , సాగునీరు, విద్యుత్ అందక వ్యవసాయం దండగా అనే స్థాయికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీ కులవృత్తులకు రూ.లక్ష ఆర్థికసాయం పథకానికి శ్రీకారం చుట్టారు. లబ్ధిదారులకు రెండు యూనిట్లను అందజేసి కార్యక్రమానికి ప్రారంభించారు. సంక్షేమం,అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నేడు ఇతర రాష్ట్రాలు తెలంగాణ పథకాలు కోరుకుంటున్నాయన్నారు.అర్హులైన - మిగతా2లో..

# సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలు..!

**- సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం**
**- రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు పరుస్తు ప్రజల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది**
**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,జూన్9,ప్రభాతవార్త:** సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ రకాల పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తు వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు.దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఐడివోసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్షేమ దినోత్సవం వేడుకలకు జిల్లాకలెక్టర్‌తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని మంత్రి అన్నారు. వృద్ధాప్య పెన్షన్‌లు 16,867 మందికి గాను రూ.340.04 లక్షలు, వితంతు పెన్షన్లు 15,718 మందికి గాను రూ.316.87 లక్షలు, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు వంటి వివిధ రకాల పెన్షన్‌లకు సంబంధించి జిల్లాలో మొత్తం 41,422 మందికి గాను రూ.902.21 లక్షలు ప్రతి నెల ఖర్చు చేస్తున్నదని కొత్తగా 24,570 మందికి గాను రూ.581.56 కోట్ల పెన్షన్‌లు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్త్రీ నిధి పథకం ద్వారా 110 స్వయం సహాయక సంఘాలకు రూ.1 కోటి 85 లక్షల చెక్కులను పంపిణీ చేసినట్లు, పీఎంఎఫ్ఎంఈ ద్వారా 19 మందికి రూ.76 లక్షల 15వేల చెక్కులు అందించినట్లు మంత్రి తెలిపారు. ఎస్‌సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలో 9.0 పాయింట్స్ పైన ఉత్తీర్ణత సాధించిన 7 మంది విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేసినట్లు తెలిపారు. అంతకుముందు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. 6 యూనిట్లకు సంబంధించిన 120 గొర్రెలను, 6 పొట్టేళ్లను పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. దళితబంధు పథకం ద్వారా రవాణా, డైరీ యూనిట్లు పౌల్ట్రీ, ట్రాక్టర్లు , వాహనాలు, కార్ ట్రాలీ, రిటైల్ షాపులు, సర్వీస్ సెక్టార్ విభాగాలలో మొత్తం 199 యూనిట్లకు ఒక్కొక్కటి రూ.10 లక్షల చొప్పున 19 కోట్ల 90 లక్షలు గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా 6 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రూ.6 లక్షలు రుణాలను మిగతా2లో..



స్త్రీ నిధి ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



రెండో విడత గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి, కలెక్టర్‌తో గొల్ల కురుమలు

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం..!

**మొదటిపేజీ తరువాయి భాగం...**



ఇళ్ళ పట్టాలు అందుకొన్న లబ్దిదారులతో ఎమ్మెల్యే ఆల

అందజేశారు. రూ. 2కోట్ల 79లక్షల రూపాయల చెక్కును మహిళా సంఘం సభ్యులకు ఎమ్మెల్యే ఆల అందజేశారు. అలాగే అజిలాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కే. లక్ష్మయ్యకు 2లక్షల బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ చెక్కును భాదిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే ఆల అందజేశారు. కులాంతర వివాహం చేసుకొన్న రెండు జంటలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల50వేల చొప్పున చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖర్‌రెడ్డి, వ్యవసాయమార్కెట్ చైర్మెన్ ఉమ్మిగారి విజయవెంకటేశ్, దేవరకద్ర పీఏసిఎస్‌చైర్మెన్ నరేందర్‌రెడ్డి, వీరప్పయ్యదేవస్థానం చైర్మెన్ శివానంద్‌లతో పాటు సర్పంచులు సక్కరి అంజనేయులు, శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు ఉమ్మిగారి వెంకటేశ్, రంగయ్యగౌడ్, కొండ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రాములు, దొబ్బలి అంజనేయులు, కొండభాస్కర్‌రెడ్డి, యూత్‌నాయకులు రాధాకృష్ణ, యుగేందర్‌రెడ్డి, సయ్యద్‌జకీ, చల్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సంక్షేమ ప్రభుత్వం..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

బీసీ కులవృత్తి దారులకు విడుతల వారీగా రూ. లక్ష ఆర్థికసాయం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దొరెపల్లి లక్ష్మీరవీందర్, వైస్ చైర్‌పర్సన్ సారికారా మ్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, నందకిషోర్‌గౌడ్, ఉమాశంకర్‌గౌడ్, శశికిరణ్, దేవా, సతీష్, చైతన్యచౌహాన్, నాయకులు పిట్టల మురళి, బీకేఆర్, నాగిరెడ్డి, డానిష్, శ్రీశైలం యాదవ్, హఫీజ్, ప్రీతం, టైగర్ నర్సింహులు, జీనురాల సత్యం, సూరి, చెన్నకేశవులు యాదవ్ పాల్గొన్నారు.

# పీయూ అధ్యాపకుల మౌన దీక్ష

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 9, ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీ అధ్యాపకులు (పుటా) శుక్రవారం మౌన దీక్ష నిర్వహించారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను, అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పీయూ ప్రధాన ద్వారం వద్ద నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 12యూనివర్సిటీల్లో పని చేస్తున్న 1335 మందిని రైగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో పాలమూరు యూనివర్సిటలో, జెన్‌ఎటీయూలో జరిగిన చర్చాగోష్టి నిర్వహించి అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఏకవాఖ్య తీర్మానం తీర్మాణం చేసినట్లు తెలిపారు. డిగ్రీ, ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన మాదిరిగానే యూనివర్సిటీ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. నిరసనలో పుటా అధ్యక్షుడు డా. వంగరి భూమయ్య, అధ్యాపకులు సుదర్శన్‌రెడ్డి, పర్వతాలు, అర్జున్‌కుమార్, రవికుమార్, స్వాతి, నరేశ్, సోమేశ్, చెన్నయ్య, చెన్నయ్య, మాధూరిమోహన్, కల్పన, రవీందర్‌రెడ్డి, విజయ్ భాస్కర్, జావేద్, వెంకటేశ్, రవికాంత్, సుదర్శన్, వేణు, సోమేశ్, సింగ్, రంగప్ప, గురుస్వామి, శ్రీలత, రాఘవేందర్, నాగరాజు పాల్గొన్నారు.



పీయూలో మౌనదీక్ష నిర్వహిస్తున్న పీయూ కాంట్రాక్టు అధ్యాపకులు

# బహిరంగ సభను విజయవంతం చేయండి..

**గద్వాల ప్రతినిధి, జూన్ 09 ప్రభాతవార్త :** ప్రియతమ నేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పర్యటనను పురస్కరించుకుని ఈ నెల12న గద్వాల జిల్లా కేంద్రంలో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కన్జ్యూమర్ ఫోరం ఛైర్మన్ గట్టుతిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటన్న, వైస్ ఎంపిపి పెద్ద వీరన్న, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డిలు పిలుపునిచ్చారు. మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట, కుర్తిరావుల చెరువు, విఠలాపురం, నాగర్‌దొడ్డి, మల్లెందొడ్డి గ్రామాల ప్రజలతో కలిసి గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరు ఈ బహిరంగ సభకు హాజరు రావాలని హాజరై భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మధుసూదన్, జంగం చంద్రశేఖరయ్య, గ్రామాల సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సభ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

# రాజన్న సంక్షేమ రాజ్యం మళ్లీ రావాలి..

**గడప గడపకు వైఎస్ఆర్ పథకంలో మందడి సరోజిరెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 09 ప్రభాతవార్త :** అవినీతి ప్రభుత్వం బిఆర్ఎస్‌ను గద్దెదింపాలని, వైఎస్ఆర్ సంక్షేమ రాజ్యాన్ని మళ్లీ తీసుకొస్తామని వైఎస్ఆర్ టిపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజిరెడ్డి అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మండలంలోని కొత్త మొల్గర గ్రామంలో గడప గడపకు వైఎస్ఆర్ కార్యక్రమానికి సరోజ్‌రెడ్డి హాజరై గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి రాజశేఖర్‌రెడ్డి చేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య శ్రీ కాని ఫీజు రియాంబర్స్‌మెంట్, పావలా వడ్డి రుణం, రుణ మాఫీ లాంటి మరెన్నో సంక్షేమ పథకాలు చేశారని ప్రజలకు వివరించారు. ఇప్పుడున్న కెసిఆర్ ప్రభుత్వం కేవలం హామీలకే పరిమితమైందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చాలామంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులుగా మిగులుతున్నారని చెప్పారు. ఇలాంటి ప్రభుత్వాన్ని గద్దె దించాలని రాజన్న సంక్షేమ పాలన మళ్లీ రావాలంటే ప్రజలందరు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొల్గర జహంగీర్, జిల్లా కార్యదర్శి రఘురెడ్డి, ఆదిల్ ఆనంద్, కృష్ణయ్య, నందకిశోర్, రవి పాల్గొన్నారు.



వైఎస్ఆర్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మందడి సరోజ్‌రెడ్డి

# ఛలో గద్వాల కెసిఆర్ సభకు భారీగా తరలి రండి

**ధరూర్, జూన్ 09 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఛలో గద్వాల పోస్టర్‌ను రిలీజ్ చేసిన తెలంగాణ రాష్ట్ర కన్జ్యూమర్ చైర్మన్ గట్టు తిమ్మప్ప జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రామన్‌గౌడ్, ధరూర్ మాజీ ఎంపిటిసి డిఆర్ శ్రీధర్, ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ధరూర్ మండల కేంద్రంలోని డిఆర్ శ్రీధర్ ఇంటి దగ్గర ఛలో గద్వాల్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. స్థానిక గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 12న జరగబోయే కెసిఆర్ బహిరంగ సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది. ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ కెసిఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్‌నాయుడు, రామన్న, పెద్ద దేవన్న, పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కెసిఆర్ సభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

# రాష్ట్రంలో రూ.62వేల కోట్లతో సంక్షేమ పథకాల అమలు...

**కల్వకుర్తి, జూన్09 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రూ. 62వేల కోట్లతో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నామని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరు సంతోషంగా జీవించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైన అమలవుతున్నాయా అని ఆయన ప్రశ్నించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ పథకాల అమలు దినోత్సవంలో భాగంగా శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని రాయల్ ప్యాలెస్‌లోనిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ లబ్ధిదారులకు చెక్కులను, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2వ విడతలో రూ. 6వేల కోట్లతో 3,60లక్షల కుటుంబాలకు గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వృద్ధులు, వితంతవులు, వికలాంగులు 43.65లక్షల మందికి ఫించన్ లబ్ధిదారులకు నెలకు రూ. 955,69 కోట్ల చొప్పున ఇప్పటి వరకు రూ. 58,696 కోట్లు చెల్లించామన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు భీమాను అమలు పరుస్తున్నామన్నారు. ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయడంతో పాటు 37 పల్లె దవాఖానాలను ఏర్పాటు చేశామన్నారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్టులతో ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగిందన్నారు. సీఎం కేసీఆర్ కారణజన్ములని, ఆయన పాలన రామరాజ్యాన్ని తలపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఆర్డీఓ రాజేష్‌కుమార్, తహసీల్దార్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, ఎంపీపీ సామ మనోహార, జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్, రైతు సమన్వయ సమితి కన్వీనర్లు అర్జున్‌రావు, భాస్కర్‌రావుతో పాటు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# గ్రూప్-1 పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి...

**-పరీక్షల నిర్వహణపై పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లుదే: జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 09 ప్రభాతవార్త:** ఈ నెల 11న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్షలను అత్యంత పకడ్బందిగా ఏర్పాట్లు చేసి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్, లైజెనింగ్ అధికారులు, రూట్ అధికారులతో గ్రూప్-1 పరీక్షలపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 11, కల్వకుర్తి 5లో, అచ్చంపేటలో 3పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా కేంద్రాల్లో నిర్వహించే గ్రూప్-1 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందిగా నిర్వహించాలని ఆదేశించారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఓఎంఆర్ విధానంలో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష సమయానికి 15 నిముషాల కంటే ముందే గేట్లు మూసివేయాలన్నారు. 10.15 తర్వాత ఎవ్వరిని అనుమతించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో నిర్వహించే 19 పరీక్ష కేంద్రాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రతి పరీక్షా కేంద్రం నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సీసీ కెమెరాలను సంబంధిత అధికారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా అధికారులు, పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.



జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

# సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలు..!





మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సమావేశానికి హాజరైన ప్రజలు

**మొదటి పేజీ తరువాయి భాగం...**

అందించినట్లు తెలిపారు. ఏ కారణం చేత అయిన రైతు మరణించినట్లయితే ఆ కుటుంబానికి రూ. 5 లక్షలు పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలని, ఒక్కో విద్యార్థి మీద ఏటా ప్రభుత్వం రూ. 1.20లక్షలు ఖర్చు పెడుతూ లక్షల మంది పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నదని ఆయన అన్నారు. 600 పడకల ఆసుపత్రి నిర్మించుకున్నట్లు ప్రతి రెండు మూడు గ్రామాలకు ఒక పల్లె దవాఖాన ఏర్పాటు చేయడం, డయాలసిస్ కోసం వనపర్తిలోనే ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, రైతుబంధు, రైతు భీమా, దళితబంధు, ఆసరా వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , గొర్రెల కాపరి సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా అధికారులు ప్రజా ప్రతినిదులు లబ్ధిదారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల భాగంగా సంక్షేమ సంబరాలు..

**మొదటి పేజీ తరువాయి భాగం...**

జరిగింది. మొదట ఈ పథకంలో 50 వేల రూపాయలను అందజేసే వారు ప్రస్తుతం ఒక లక్షా 116 రూపాయల కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పేదింటి ఆడపడుచులకు అందజేయడం అదేవిధంగా ఆసరా పింఛన్ పథకం ద్వారా ఒంటరి మహిళలకు, వృద్ధులకు, గీత కార్మికులకు 2016, వికలాంగులకు 3016 రూపాయలు అందజేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు కార్యక్రమాలను నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలను కెసిఆర్ నిర్దేశించారు. వీటిని ప్రతిరోజు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని, అదేవిధంగా బిసిల అభివృద్ధి కోసం కుల వృత్తులను చేసే వారికి లక్ష రూపాయలు రుణాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ స్థలాలలో నిరుపేదలైన పేద ప్రజలకు ఇండ్ల పట్టాలను కేటాయించాలని కోరారు. దశాబ్ది ఉత్సవాలను వేడుకలు పాల్గొని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపిపిలు విజయ్, ప్రతాప్‌గౌడ్, నజీమున్నిసాబేగం, మనోరమ, జడ్పీటిసిలు రాజశేఖర్, బాసు శ్యామల, వైస్ ఎంపిపి రామ కృష్ణనాయుడు, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్

# బీఆర్ఎస్ సంక్షేమ ప్రభుత్వం: ఎంపి రాములు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

సకల జనుల్లో సంతోషం, పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అభివృద్ధిని కండ్ల ముందే చూపిస్తూ కనీ, విని ఎరుగని సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికి వాటి ఫలాలను అందిస్తున్నదన్నారు. అంతకు ముందు నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి నూతన కలెక్టరేట్ వరకు దళితబంధు పథకం ద్వారా లబ్ధిపొందిన 33 మంది లబ్ధిదారుల ట్రాక్టర్లతో జిల్లా షెడ్యూల్డ్ కులాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సంక్షేమ దినోత్సవం సంబురాల్లో మహిళలు బతుకమ్మ పాటలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ సంస్కృతిక శాఖ కళాకారులు ప్రభుత్వ సంక్షేమ ఫలాలపై గేయ రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి రామ్‌లాల్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి, అదనపు డీఆర్‌డీ ఓలక్ష్మినారాయణ, ఈపీఎం అరుణాదేవి, సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.



బతుకమ్మలు ఆడుతున్న మహిళలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రాములు

# సీఎం కెసిఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**కెటిదొడ్డి, జూన్ 09 ప్రభాతవార్త :** మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు పర్యటనను పురస్కరించుకుని ఈనెల 12వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కెటిదొడ్డి మండల వైస్ ఎంపిపి రామకృష్ణ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుంద, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు హనుమంతు పిలుపునిచ్చారు. కెటిదొడ్డి మండల పరిధిలోని సుల్తాన్‌పురం, యర్సన్‌దొడ్డి, సోంపురం, కుచినెర్ల, మల్లాపురం, మల్లాపురం తండా, నందిన్నె, రంగపురం గ్రామాలలో గ్రామ ప్రజలతో కలిసి ఇంటింట తిరిగి గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరు ఈ బహిరంగ సభకు హాజరు కావాలని హాజరై భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని గ్రామాల ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు గోపాల్ యాదవ్, రాజు, తిక్కన్న, ఎంపిటిసి తిమ్మప్ప, మాజీ ఎంపిటిసి హరిప్రసాద్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిల్లు వీరన్న, రంగారెడ్డి, నారాయణ, నాసిరుద్దిన్, వీరేష్, కార్యకర్తలు యూత్ అధికారులు పాల్గొన్నారు.



## మఠం సురేష్‌స్వామిని సన్మానించిన ఎమ్మెల్యే ఆల



**దేవరకద్ర, జూన్ 09 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం గోపన్‌పల్లికి చెందిన అర్చకుడు మఠం సురేష్‌స్వామిని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. గత ఏప్రిల్ 26న హైద్రాబాద్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్ భవనంలో శ్రీ త్రినయన సంస్కృతిక కళా నిలయం సేవాసంస్థ అధ్వర్యంలో మఠం సురేష్‌స్వామి నంది అవార్డు అందుకొన్నారు. దీంతో ఆయనను ఎమ్మెల్యే ఆల సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన రవికుమార్

**వెల్దండ, జూన్ 09 ప్రభాతవార్త:** వెల్దండ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన చంద్రశేఖర్ కలెక్టరేట్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో కలెక్టరేట్ నుంచి వచ్చిన రవికుమార్ శుక్రవారం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత మండల ప్రజలు, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డీటీ, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.



## బిసి కులవృత్తులవారికి రూ.10లక్షలు అందజేయాలి

**-టీపీసీసీ ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మెన్ రాజమూరి శ్రీనివాసులు**

**దేవరకద్ర, జూన్ 09 ప్రభాతవార్త:** బిసి కులవృత్తుల వారికి ప్రభుత్వం రూ. లక్ష కాకుండా రూ. 10లక్షల ఆర్థికసహాయాన్ని అందజేయాలని టీపీ సీసీ ఓబిసి రాష్ట్ర వైస్‌చైర్మెన్ రాజమూరి శ్రీనివాసులు శుక్రవారం డిమాండ్ చేశారు. బిసి కులవృత్తులవారికి ప్రభుత్వం రూ. లక్ష ఇస్తే అవి ఏ వ్యాపారానికి సరిపోవన్నారు. కావున ఈ విషయంలో ప్రభుత్వం మరో సారి అలోచన చేసి దానిని లక్షకు బదులు 10లక్షలకు పెంచాలన్నారు. అప్పుడు వాటితో ఏ వ్యాపారం అయిన పెట్టుకోవడానికి వీలుంటుందన్నారు.



## మృతుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు

**వెల్దండ, జూన్ 09 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము నర్సింహ్మలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని బీజేపీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిశేఖర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు విజయేందర్‌రెడ్డిలు కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల బియ్యం, రూ. 2వేల నగదు ఆర్థికసహాయం అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, అంతిరెడ్డి, వెంకటయ్య, అంజయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



## వ్యాపారస్థులకు గొడుగులను పంపిణీ చేసిన ట్రస్ట్

**దేవరకద్ర, జూన్ 09 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం దేవరకద్రకు చెందిన యువనాయకుడు కొండ ప్రశాంత్‌రెడ్డి ఆదేశానుసారం హెల్పింగ్ హ్యాండ్ ట్రస్ట్ అధ్వర్యంలో వ్యాపారాలు చేసుకొనే వ్యాపారస్థులకు గొడుగులను పంపిణీ చేశారు. ఎండ, వాన నుండి రక్షణకోసం ట్రస్ట్ చిరువ్యాపారస్థులకు ఈ గోడుగులను అందజేసింది. దీంతో ట్రస్ట్ సభ్యులతో పాటు కొండ ప్రశాంత్‌రెడ్డిలను వ్యాపారస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, పరమటి మహేశ్, వాకిటి అంజనేయులు, నట్టలి కృష్ణయ్య, వినోద్, టీయం వెంకటేశ్, నరేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిద్దాం ..

**- ఎస్ఎఫ్‌డీ తెలంగాణ ప్రాంత ప్రముఖ్ స్వామి**

**వనపర్తి టౌన్, జూన్9, ప్రభాతవార్త:** ప్లాస్టిక్ వాడకాన్ని తరిమేద్దామని స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ తెలంగాణ ప్రాంత ప్రముఖ స్వామి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎస్ఎఫ్‌డి వనపర్తి శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాలను తగ్గించే విధంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్‌డి తెలంగాణ ప్రాంత ప్రముఖ్ స్వామి మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వాడకాలను నిషేదిద్దామనే ఉద్దేశ్యంతో ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వాడకాలను నిషేదిద్దామనే ఉద్దేశ్యంతో ప్రపంచవ్యాప్తంగా ప్రచారాలు 170కి పై దేశాలు జూన్ 05 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రకటించి 1973-2023 కి 50 సం.లు అవుతున్న సందర్భంగా ఈ సంవత్సరం ప్లాస్టిక్ వాడకాలను తగ్గించే విధంగా ప్రచారం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్‌డి దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ రహిత భారత్ నిర్మాణం కోసం అవగాహన తీసుకురావడం కోసం ఎస్ఎఫ్‌డి ఆధ్వర్యంలో విద్యా సంస్థలు, యువతను, సామాజిక సంస్థలను భాగస్వాములను చేస్తు ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రతి ఒక్కరం భాగస్వాములమై పర్యావరణ కాలుష్యం తగ్గించే ప్రయత్నం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్‌డి జిల్లా కన్వీనర్ భవిత, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జగదీష్, నగర కార్యదర్శి బాలకృష్ణ, జోనల్ ఇంచార్జీ కేదార్ నాథ్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను గొర్రెల కాపరులుగా మార్చిన బీఆర్ఎస్

- ◆ సంక్షేమ సంబురాలు కాదు..సంక్షోభ సంబురాలు!
- ◆ అమలుకు నోచుకోని గిరిజన బంధు
- ◆ అచ్చంపేట బీజేపీ నేత దేవినేని సతీష్‌మాదిగ

**అచ్చంపేట, జూన్09 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని ప్రగల్భాలు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన కల్పించకుండా కులాల వారిగా యాదవులకు గొర్రెలు, బర్రెలు, ముదిరాజులకు చేపలను అందిస్తూ నిరుద్యోగ యువతను గొర్రెల కాపరులుగా మార్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని అచ్చంపేట బీజేపీ నేత దేవినేని సతీష్‌మాదిగ దుయ్యబట్టారు. శుక్రవారం అచ్చంపేట నియోజకవర్గంలోని మున్ననూర్ గ్రామంలో ఉన్న ఐటీడీఏ మాడా కార్యాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల సమయంలో గిరిజనులను ఆకట్టుకునేందుకు గిరిజనబంధు అందించి అభివృద్ధి పరుస్తామని ప్రకటనలు చేశారు కానీ నేటికి గిరిజనబంధు అమలుకు నోచుకోలేదని ఆయన ఎద్దేవా చేశారు. ఎస్సీ, ఎస్టీల కోసం మంజూరైన అభివృద్ధి నిధులు పక్కదారి మళ్లించి దళితబంధు పేరుతో కొంతమందికి రూ.10లక్షల చొప్పున రుణాలు అందించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరయ్యే రుణాలను బంద్ చేసి దళితుల నోట్లో మట్టి కొట్టారని ఆయన విమర్శించారు. గిరిజనులకు 3 ఎకరాల భూపంపిణీ చేస్తామన్న మాట ప్రకటన వరకే పరిమితమైందని, 10 శాతం



ఖాళీ సీట్లతో దర్శనమిస్తున్న ఐటీడీఏ, మాడా కార్యాలయాలు

రిజర్వేషన్ కల్పించి ఎస్టీలను ఆదుకుంటామని చేసిన ప్రసంగాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆయన పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ నిధులు కేటాయించకుండా ఎన్నికలు ఆసన్నం కావడంతో బీసీలకు రూ.1లక్ష చొప్పున అభివృద్ధి పేరిట అందిస్తామని సూచిస్తూ మరోసారి మోసం చేయడానికి కుట్రలు పన్నుతుందన్నారు. ఐటీడీఏ మాడా కార్యాలయాలు చెంచు, గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ కార్యాలయాలు నిర్లక్ష్యానికి గురై చెంచు,గిరిజనుల బ్రతుకులను ఆగం పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఐటీడీఏ,మాడా కార్యాలయాలను సందర్శించిన సమయంలో కార్యాలయంలోఒక్కరు కూడా లేకపోవడంతో డీటీఓ కమల్‌కర్‌రెడ్డిని ఫోన్‌లో సంప్రదించగా సంక్షేమ సంబురాల నిర్వహణలో గ్రామాల్లో ఉన్నామని, మున్ననూర్‌లో ఉన్న ఐటీడీఏ, మాడా కార్యాలయాలు జిల్లా పరిధిలో ఉన్నాయని దురుసుగా సమాధానమివ్వడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్ననూర్‌లోని ఐటీడీఏ, మాడా కార్యాలయాన్ని జిల్లా కేంద్రానికి తరలించడానికి ప్రయత్నిస్తున్నారని, కార్యాలయాలు మన్ననూర్‌లో ఉంచి చెంచు, గిరిజనులను ఆదుకోవాలని, లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామన్నారు. రానున్న రోజుల్లో అచ్చంపేటలో, తెలంగాణలో బీజేపీ జెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మంగ్యానాయక్, బాలాజీ, రాజు, మల్లేష్, రవి, అచల్‌రెడ్డి, రవియాదవ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న అచ్చంపేట బీజేపీ నేత దేవినేని సతీష్‌మాదిగ

## అభివృద్ధికి లేని నిధులు.. సంబురాలకు ఎలా వచ్చాయి?

-ఎన్నికల కోసమే దశాబ్ది సంబురాలా..!

-కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి, కోనాపూర్ సర్పంచ్ క్యామ పరుశరాములు



**వంగూరు, జూన్09 ప్రభాతవార్త:** పల్లెల అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేస్తూ ఎన్నికల సమయం ఆసన్నం కావడంతో దశాబ్ధి ఉత్సవాల పేరిట ఎన్నికల ప్రచారం లాగా ప్రజా ప్రతినిధులతో, అధికారులతో ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీని నింపేందుకు కుట్రలు పన్నుతూ దశాబ్ధి ఉత్సవాలు నిర్వహించడమేమిటని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి, కోనాపూర్ సర్పంచ్ క్యామ పరుశ రాములు ప్రశ్నించారు. శుక్రవారం క్యామ పరుశ రాములు ప్రభాతవార్తతో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకొని పని చేయాలనుకున్న ప్రభుత్వం ప్రజలపైనే కుట్రలు పన్ని పల్లెలను ఆగం చేస్తూ మరోసారి గద్దెనెక్కేందుకు మభ్య పెడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రగల్భాలు పలుకుతుందే తప్ప బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. ఎన్నికల సమయం ఆసన్నం కాగానే పాలకులకు ప్రజలు, పల్లెలు గుర్తుకొస్తున్నాయా, పల్లెల్లో ఏమి అభివృద్ధి చేశారని సంబురాల్లో నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సక్రమంగా బిల్లులు ఇవ్వడం లేదన్నారు.

## నిరుపేదలకు వరం సీపీఎంఆర్ఎఫ్ పథకం

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**వీపనగండ్ల, జూన్9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య తండ్రి నరసింహ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తమ ఆర్థిక పరిస్థితులు బాగలేకపోవడంతో మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం తమ పరిస్థితిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి వివరించగా వారు వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ పథకం కింద రూ.2లక్షల ఎల్‌వోసిని అందజేశారు. ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... నిరుపేదలకు, ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోయినా కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని దీనితో కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా నిరుపేదలు ధైర్యంగా చికిత్స చేయించుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని ప్రజలు ఆరోగ్యకరంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎల్‌వోసిని మంజూరు చేయించినందుకు సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి లకు ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎల్‌వోసి అందజేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

## పలు శుభకార్యాలకు హాజరైన ఎంపీపీ మేఘారెడ్డి



అల్వాలలో పెళ్లి రిసెప్షన్‌లో పాల్గొన్న ఎంపీపీ మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్9, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో శుక్రవారం జరిగిన పలు శుభకార్యాల్లో వనపర్తి భవిష్యత్ నాయకులు ఎంపీపీ తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. అల్వాల గ్రామంలో పెద్దగౌని కృష్ణారెడ్డి కూతురు పెళ్లి రిసెప్షన్‌కు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.పామిరెడ్డిపల్లి గ్రామంలో మహమ్మద్ అఫీజ్ నివాసంలో జరిగిన షర్మానీ కార్యక్రమానికి మేఘారెడ్డి హాజరయ్యారు. అనంతరం పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలోని ప్రసిద్ధి గాంచిన దర్గాను దర్శించుకుని దర్గా మోజమ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిచ్చారెడ్డి, జల్లాఘణపురం మాజీ జడ్పీటీసీ రమేష్‌గౌడ్, పెద్దమందడిమాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఐ.సత్యారెడ్డి, కౌన్సిలర్లు బ్రహ్మం, వెంకటేష్, రాధాకృష్ణ, నాయకులుఎల్.సతీష్ కుమార్, తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటయ్య, వెంకటేష్, విష్ణువర్ధన్, శ్రీకాంత్, లతీఫ్, అస్లాం, ఫజల్, తాహీర్, తిరుపతి యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

-అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



**దేవరకద్ర, జూన్ 09 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకాపరమే శ్వరి అమ్మవారి దేవ స్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకర శర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈసందర్భంగావాసవిమాత అమ్మవారుఅలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు.అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు.మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవ స్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

-ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, జూన్09 ప్రభాతవార్త:** దేశంలో ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో తలమానికంగా నిలిచిందని, కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని ప్రభుత్వ విఫ్,అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. శుక్రవారం బల్మూర్ మండలంలో తెలంగాణదశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంక్షేమ పథక దినోత్సవంలో పాల్గొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుకుంటుందన్నారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశ పెట్టి పేదల పక్షపాతిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిలిచారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఆశ్రమ పాఠశాలలను ఇంగ్లీష్ మీడియానికిమార్చడం ద్వారా విద్యార్థులసంఖ్య గణనీయంగా పెరిగిందని, దీంతో ప్రస్తుతం ఉన్న 1804 సీఆర్‌పీలకు, 294 కాంట్రాక్టు ఉద్యోగుల నియామకానికి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. కులంతార వివాహాలు చేసుకున్న 7 మందికి రూ.2.50లక్షల చొప్పున చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, పీఏసీఎస్ చైర్మన్ నర్సయ్య యాదవ్, సర్పంచ్ శివశంకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## ప్రజా గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు

**అమరచింత, జూన్9, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జూన్ 11వ తేదీ సాయంత్రం మూడు గంటలకు జరిగే సీపీఐ ప్రజాగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ప్రజలకు సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం బహిరంగ సభ గోడపత్రికలను అమరచింతలో విడుదల చేశారు. శుక్రవారం బహిరంగ సభ గోడపత్రికలను అమరచింతలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీతో హఠావో, దేశ్‌కో బచావో నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి మే 15 వరకు 30 రోజుల పాటు గ్రామ గ్రామాన పాదయాత్రలు చేసి బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలలో ఎండగట్టడం జరిగిందన్నారు. ప్రజల నుండి మంచి స్పందన లభించిందన్నారు. పాదయాత్రల ముగింపు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ నాయకులు నారాయణ, చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, సభకు హాజరై ప్రసంగిస్తారన్నారు. లక్ష మందితో జరిగే భారీ బహిరంగ సభకు వనపర్తి జిల్లా నుండి పెద్ద ఎత్తున పాల్గొన్నారని కోరారు. సీపీఐ అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, మశప్ప, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ పాల్గొన్నారు.



ప్రజాగర్జన గోడపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

### తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు కాదు

## కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**అమరచింత, జూన్9, ప్రభాతవార్త:** సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలతహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి పార్టీ డివిజన్ కార్యదర్శి ప్రసాద్, డివిజన్ నాయకులు రాజు, అచల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజన్నలు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి జూన్ 2కు దశాబ్దం గడిచింది. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ద ఉత్సవాలు జరపాలని పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటుంది. కానీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేర్చలేదు. కోటి ఆశలతో విద్యార్థి యువకులు ఉద్యోగులు సకలజనులు తెలంగాణ ఉద్యమంలో భాగ స్వాములై కొట్లాడి తెచ్చుకున్న ఈ తెలంగాణలో అనేక మంది విద్యార్థి అమరవీరుల బలిదానాలు జరిగాయి ఇచ్చిన హామీలన్ని ఈ ప్రభుత్వం నెరవేర్చలేదు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయి. నీళ్లు, నియా మకాలు జరుగుతాయని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, రైతుల రుణాలను మొత్తం మాఫీ చేయాలని, పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలని, రేషన్ కార్డులు పెన్షన్లు ఇళ్ల స్థలాలు అర్హులందరికీ ఇవ్వాలి, అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలి, ఇంటి స్థలాలు ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని, ధరణి వెబ్‌సైట్ అవకతవకలను వెంటనే సరి చేయాలని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని, నిరుద్యోగులందరికీ రూ.10వేలు నిరుద్యోగ భతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల డిప్యూటీ తహసీల్దార్‌కుఅందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ మండలనాయకులు వెంకటయ్య, వెంకటేష్, బాలస్వామి, రాములు, లక్ష్మణ్, వెంకటమ్మ, శిరీష, సుజాత తదితరులు పాల్గొన్నారు.




మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు

## ప్రభుత్వ వ్యతిరేకత నుండి ప్రజల దృష్టి మరల్చడానికే సంబురాలు

- టీడీపీ అధ్యక్షులు నందిమల్ల అశోక్

**వనపర్తి టౌన్, జూన్9, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల పేరిట అధికారులు ప్రజాప్రతినిధులు రాష్ట్రవ్యాప్తంగా విందు వినోదాలలో పాల్గొంటూ తెలంగాణ బంగారు తెలంగాణ అయ్యిందని ప్రజలను మభ్యపెట్టి మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని టీడీపీ అధ్యక్షులు నందిమల్ల అశోక్ విమర్శించారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ప్రచారం కోసం పది రోజుల పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. స్కూల్, కాలేజీలు ప్రారంభం కావడంతో విద్యార్థులకు కావలసిన సర్టిఫికెట్లు ఇవ్వడంలో విద్యార్థులు, ప్రజావాణి రద్దు చేయడంతో వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,దశాబ్ది ఉత్సవాలుఎందుకోసమే ప్రభుత్వం స్పష్టపరచాలని, తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన కుటుంబాలను రోడ్ల పాలు చేసి వారి త్యాగాలపై భోగాలు అనుభవిస్తున్నందుకా ఉద్యమద్రోహులను అందలం ఎక్కించిన్నందుకా ఆయన విమర్శించారు. ధరణి పేరుతో పేద రైతులకు ఎన్నో సమస్యలు సృష్టించి కార్యాలయాల చుట్టు తిప్పుతున్నందుకా, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ ప్రతి పరీక్షలో పేపర్ లీకేజీ చేసి వారి ఆత్మహత్యలకు కారణమైనందుకా, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని మాట తప్పినందుకా, దళిత బంధు పేరు చెప్పి వారికి ఇచ్చే సబ్సిడీ పథకాలు ఎత్తివేసినందుకా ఆయన విమర్శించారు. ఇంటికో ఉద్యోగం పేరిట నిరుద్యోగులను మోసం చేసినందుకా,పేద ప్రజలకు డబల్ బెడ్‌రూమ్ ఇవ్వనందుకా,అభివృద్ధి పేరిట రాష్ట్రవ్యాప్తంగా అవి నీతి అరాచకాలు సాగిస్తున్నందుకా అని విమర్శించారు. నీళ్ల పేరిట నిధులు దుర్వినియోగం నిధులపేరిట సహజవనరులు దోచుకోవడం,నియా మకాల పేరిటమీఇంట్లో ఉద్యోగాలు తీసుకునేందుకా అని ఆయన మండిపడ్డారు.



మాట్లాడుతున్న టీడీపీ అధ్యక్షుడు నందిమల్ల అశోక్

## పామిరెడ్డిపల్లిలో మృతుల కుటుంబాలకు మేఘారెడ్డి ఆర్థిక సహాయం

**పెద్దమందడి, జూన్9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన రెండు కుటుంబాలకు పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు . పామిరెడ్డిపల్లి టీఎంఆర్ యువసేన నాయకులు మృతుల కుటుంబాల ఆర్థిక పరిస్థితి గురించి ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే స్పందించిన ఎంపీపీ 10వేల రూపాయలను పంపగా కుర్వ శివయ్య కుటుంబానికి రూ.5వేలు , వడ్డె వెంకటయ్య కుటుంబానికి రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భర్త లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీశైలం, వార్డు సభ్యులు చందు, భాస్క ర్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేష్, యాదయ్య గౌడ్, మహేష్, మహేశ్వర్ రెడ్డి, శేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న టీఎంఆర్ యువసేన నాయకులు

## ధ్వజస్థంభ స్థాపనకు రెండు లక్షల రూపాయల విరాళం



మానాజీ పేట గ్రామస్తులకు ధ్వజస్థంభ ప్రతిష్టకు రెండు లక్షలు విరాళం అందజేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్9, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా జల్లాఘణపురం మండల పరిధిలోని మానాజీపేట గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ ముచ్చింతల ఆంజనేయ స్వామి దేవాలయాన్ని ధ్వజస్థంభ ప్రాణ ప్రతిష్టకు వనపర్తి నియోజకవర్గ నాయకులు ఎంపీపీ మేఘారెడ్డి శువ్రారం రెండు లక్షల రూపాయలను స్థానిక సర్పంచ్ సతీష్ గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేఘారెడ్డి మాట్లాడుతూ... ముచ్చింతల ఆంజనేయ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ముఖ్యంగా మానాజీపేట గ్రామస్తులు ఆంజనేయ స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉచిత ధ్యాన యోగ శిక్షణ శిబిరం

**కల్వకుర్తి, జూన్ 09 ప్రభాతవార్త:** శ్రీ సత్యసాయి ధ్యాన మండలి భిక్షమయ్య గురూజీ ఆశీస్సులతో యోగాలో నిష్ణాతులైన రంజిత్ గురూజీచే కల్వకుర్తి మరియు పరిసర ప్రాంత ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం సమగ్ర వ్యక్తిత్వ వికాసం కోసం ఉచితంగా 10 రోజుల పాటు వ్యక్తిత్వ వికాసం మరియు ధ్యాన యోగా శిక్షణ శిబిరాన్ని శనివారం సాయంత్రం 6 గంటలకు సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ప్రారంభమవుతుందని సత్యసాయి ధ్యాన మండలి రంజిత్‌గూరుజీ పేర్కొన్నారు. ఆదివారం నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో 2 బ్యాచ్‌లు నిర్వహించబడును, ఈ శిక్షణలో పాల్గొనడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులన్ని నివారించుకోవచ్చునని, మానసిక ప్రశాంతత పెంపొందించుకోవచ్చునన్నారు. ఏకాగ్రత జ్ఞాపకశక్తి, ప్రతిభ సామర్థ్యాలు పెరుగుతాయని, ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. నరాల పటుత్వం పెరుగుతుందని, గుండెకు సంబంధించిన వ్యాధులు దూరమవుతాయని, ప్రతి ఒక్కరు కుల మత వర్గ బేదం లేకుండా కుటుంబ సమేతంగా యోగా శిక్షణలో పాల్గొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.

## పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీకి సర్వం సిద్ధం

**వనపర్తి విద్యా విభాగం, జూన్9, ప్రభాతవార్త:** పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధమైనట్లు ఈనెల 14వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరీక్షల విభాగ అధికారి మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మొత్తంలో ఐదు సెంటర్లలో వనపర్తి పట్టణంలో మూడు సెంటర్లు,అనూష అకాడమీక్ కృష్ణదేవరాయ నగర్, చాణిక్య సాయినగర్, లిటిల్ బర్డ్స్ శ్వేతానగర్, కొత్తకోటలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ,నివేదిత పాఠశాల రెండు సెంటర్లలో మొత్తం విద్యార్థులు 1014 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి పంపిన ఆర్థిక సాయం అందజేస్తున్న టీడీపీ నాయకులు

**వనపర్తి ప్రతినిధి, జూన్9, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామంలో మాల బాపన్‌పల్లి శ్రీనివాసులు గుండెపోటుతో మృతి చెందాడు.కార్యకర్తల ద్వారావిషయం తెలుసుకున్న తెలంగాణ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్య లను చరవాణిలో పరామర్శించి,మనోధైర్యమిచ్చారు. తెలుగుదేశం పార్టీ పెబ్బేరు మండల నాయకుల ద్వారా రావుల చంద్రశేఖర్ రెడ్డి శ్రీని వాస్ కుటుంబ సభ్యులకు రూ.10వేలు దహన సంస్కారాల నిమిత్తం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాజశేఖర్, గోల్డ్ బాలస్వామి ద్వారా అందజేశారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత : కేసు నమోదు

**చిన్నచింతకుంట, జూన్ 09 ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసి నట్లు ఎస్సై వి. మోహన్‌బాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకా రం మండల పరిధిలోని మద్దూరు గ్రామం సమీపంలో గల ఊకచెట్టు వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇతర ప్రాంతాలకు ఇసుకను తర లిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా తరలి స్తున్న టిఎస్ 06 ఇవి 1807 ఇంజన్, ఏపీ 22 పి1594 ట్రాలీ నంబర్లు గల ట్రాక్టర్ శుక్రవారం ఉదయం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసు కను ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా పోలీస్ సిబ్బంది వెంకట్ నాయక్, మల్లికార్జున్‌లు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌పై అలాగే ట్రాక్టర్ యజమాని చిన్న అంజన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న దృశ్యం

## వైజాగ్ బయలుదేరిన కరాటే టీమ్

**మక్తల్, జూన్ 09 ప్రభాతవార్త:** జూన్ 11న గాజువాక విశాఖపట్నంలో జరుగుతున్న జాతీ స్థాయి కరాటే పోటీలకు విద్యార్థులకు ఎంపిక అయ్యారు. ఆ విద్యార్థులకు డ్రాగన్ చోటోఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైజాగ్ గాజువాక ప్రాంతానికి వెళ్తున్న విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. మక్తల్ ప్రాంతానికి వన్నె తీసుకువచ్చి తల్లిదండ్రుల పేరుప్రఖ్యాతలు తేవాలని వారు చెప్పారు.కరాటే విద్యార్థినీ, విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ అంబ్రేష్, టోర్నమెంట్ ఇంఛార్జి ఎండి సలీం, బ్లాక్ బెల్ట్ అశోక్‌ధర్మ, అనిల్, శ్రీనివాసులు, కీర్తి, అచల, వంశీ, మనీష్, వినయ్‌కుమార్,అన్సారీ హాయతిలు టోర్నమెంట్‌లో పాల్గొన్నారని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో గోవిందు, కరాటే విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



కరాటే విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్య

# కల్వకుర్తి అభివృద్ధికి అహర్నిశలు కృషి

- గ్రామ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగాను
- నా కృషితోనే..రైతులకు భూ నష్టపరిహారం
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, జూన్ 09 ప్రభాతవార్త:** కల్వకుర్తి ప్రజలు, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తునాన్నని, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్లతో ఉన్న అనుబంధంతో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నానని, గ్రామ స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన వ్యక్తి అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రం లోని వీజెఆర్‌గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగునీటి కాల్వల కోసం రైతన్నలు తమ విలువైన భూములను అందించారని, వారి నష్ట పరిహారానికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీ ఆర్ల దృష్టికి తీసుకొని పోవడంతో రాష్ట్ర ఆర్థిక ముఖ్య కార్యదర్శి రామకృష్ణరెడ్డికి ఆదేశాలు జారీ చేయడంతో జూపల్లిలో 58 ఎకరాలకు రూ.11,20కోట్లు, తర్నికల్‌లో 6 ఎకరాల 6 గుంటలకు రూ.38లక్షలు, డీ-82 వంగూరు, డిండి పొలాలకు 48ఎకరాలకు రూ.3,61కోట్ల చొప్పుననిధులు విడుదలయ్యాయని, ఆమనగల్లు, మాడ్గుల మండలా ల్లోని రైతులకు రూ.29,30కోట్లు మంజూరయ్యాయని, చెర్కూర్, బర్కత్‌పల్లి, వెల్దండ రైతు లకు త్వరలోనే నిధులు విడుదలవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి నేను కృషి చేస్తుంటే కొందరు ఓర్వలేక మిడివిడి జ్ఞానంతో చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నారని, నియోజకవర్గంలో సీఎం కేసీఆర్‌తో మాట్లాడే వ్యక్తి ఎవరైన ఉన్నారంటే కేవలం ఎమ్మెల్యే అయినా నేను తప్ప మరెవ్వరు లేరన్నారు. నేను చేసిన పనులకు మేము చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటుకరమని, నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే బాస్ అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. బ్రోకర్ పని, జోకర్ పని ఏ నాడు చేయలేదని, సేవే మార్గంగా రాజకీయం చేశానని, ఇన్నేళ్లుగా ప్రజలు ఆదరించడం వల్లే ఎమ్మెల్యేగా కొనసాగుతున్నానని ఆయన పేర్కొన్నారు. కేఎల్‌ఐ డీ-82కాల్వ చివరి ఆయాకట్టు వరకుత్వరలోనే పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు.సర్పంచ్ స్థాయి నుంచి పనిచేసిన అనుభవంతో కల్వకుర్తి అభివృద్ధికై ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్లు భాస్కర్‌రావు, అర్జున్‌రావు, జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్, సర్పంచ్ దార్లకుమార్, శ్రీనునాయక్, నాయకులు నర్సింహ్మ,యాదయ్య,రమేష్‌గౌడ్, శ్రీనునాయక్ ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## అకాడమిక్ క్యాలెండర్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

- మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రవీందర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన అకాడమిక్ క్యాలెండర్‌ను ప్రతి పాఠశాలలో పకడ్బందీగా అమలు చేయాలని డీఈవో రవీందర్ ఆదేశించారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని ఆర్వీఎం సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ ఆఫీసర్లు, మన ఊరు - మన బడి ప్రత్యేకాధికారులతో సమావేశం డీఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. మన ఊరు మన బడి పథకం ద్వారా తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులపై చర్చించారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న అన్ని పాఠశాలలల్లో పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఎఫ్‌ఎల్‌ఎన్ -2 ప్రారంభమవుతుందని, ఉపాధ్యాయులందరూ విద్యార్థుల యొక్క కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించడానికి అనుగుణంగాకార్యాచరణ రూపొందించుకొని విద్యాబోధన చేయాలన్నారు. అకాడమిక్ ఇయర్ ప్రారంభంలోనే పిల్లలకు మోటివేషన్ తరగతులు నిర్వహించాలని త్వరలో రాష్ట్ర స్థాయి అధికారుల సందర్శన ఉంటుందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు సకాలంలో అందించాలని, పేరెంట్ టీచర్ మీటింగ్ ఖచ్చితంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షణ సమన్వయ కర్తలు బాలు యాదవ్, బైకాని గోవర్ధన్‌గౌడ్, పల్లవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిన్నంబావి, జూన్9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కొప్పునూరు గ్రామంలో 1994-95 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తమ చిన్న నాటి స్మృతులు, పాఠశాలలో అనుభవాలను స్మరించుకున్నారు. తమకు విద్యను బోధించి తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాలకు తమ వంతుగా వాటర్ ఫిల్టర్ ను పూర్వ విద్యార్థులు అందించారు. విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రశేఖర్, దశరథ సింగ్, వెంకటయ్య, ఖలీల్ ఉల్ రెహ్మాన్, సుధాకర్‌రెడ్డి, సైఫోద్దిన్, ప్రస్తుతపాఠశాల ప్రధానోపాధ్యాయులునరసింహ, ఉపాధ్యాయురాలు శర్మిష్ట, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం బహిరంగ సభ వాల్ పోస్టర్లు విడుదల



**గద్వాల ప్రతినిధి, జూన్ 09 ప్రభాతవార్త:** గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన సీఎం కెసిఆర్ గద్వాల పర్యటన సందర్భంగా గద్వాల జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభించనున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 3 గం.లకు గద్వాల జిల్లా కేంద్రంలోని అయిజ రోడ్డు దగ్గర భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. కాబట్ట బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు, ప్రజలు, రైతులు, మహిళలు, గ్రామాల,వార్డుల నుంచి పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి విజయవంతంచేయాలని కోరారు.అనంతరం సీఎం సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను జడ్పీ ఛైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు.

## 13వ రోజుకు చేరిన షాపింగ్ కాంప్లెక్స్ బాధిత లబ్ధిదారుల నిరసనదీక్ష

**దేవరకద్ర, జూన్ 09 ప్రభాతవార్త:** దేవరకద్రలో స్థానిక శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ బాధిత లబ్ధిదారులు చేస్తున్న నిరసన దీక్ష శుక్రవారం నాటికి 13వరోజుకి చేరింది. ఈ నిరసనదీక్షలను బాధిత లబ్ధిదారులు గత నెల 28న ప్రారంభించారు. అయితే ఈ సమస్యను ఎవరు పట్టించుకోకపోవడంతో వారు మళ్ళీ నిరసనదీక్ష చేపట్టిన విషయం విధితమే. ఈ సందర్భంగా బాధిత లబ్ధిదారులు ప్రసంగించారు. 2019లో విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోనున్న శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానానికి సంబందించిన స్థలంలో 54 షాపులు నిర్మిస్తామని 54 కుటుంబాల వారితో ఒక్కొక్కరితో దాదాపు రూ.4లక్షల చొప్పున డిడిలు తీసుకున్నారన్నారు. అయితే ఇంతవరకు దాదాపు 4 ఏళ్ళు గడుస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు.దీని గురించి ఎవరు కూడ పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు.ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు పట్టించుకొని వెంటనే మా సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు పెద్దఎత్తున నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ భాధిత లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాహిత్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- కవులు, కళాకారులకు సమున్నత స్థానం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూన్9, ప్రభాత వార్త:** జూన్ 11వ తేదీన తెలంగాణ సాహిత్య దినోత్సవ వేడుకలు వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం సమీకృత కార్యాలయాల సముదాయం స్టేట్ ఛాంబర్‌లో సాహిత్య దినోత్సవం వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. కవులు కళాకారులకు సమున్నత సహకారం అందిస్తు వారి సేవలను గుర్తించడం జరిగిందన్నారు. అందువల్ల సాహిత్య దినోత్సవ వేడుకలు ఇంతకు ముందు అనుకున్నట్లు నూతన ఆడిటోరియంలో కాకుండా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయాన్నే 9:30 గంటలకు బతుకమ్మలు, కోలాటం, డప్పు వాయిద్యాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభం అయి 10 గంటలకు కవి సమ్మేళనం ఉంటుందన్నారు. మధ్య మధ్యలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలన్నారు.అన్ని ఏరానపట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ... సాహిత్య దినోత్సవం నిర్వహణకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి సాహిత్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాహిత్య అభిమానులు,కవులు,కళాకారులుసాహిత్యదినోత్సవం రోజున సమీకృత కార్యాలయాల సముదాయానికి విచ్చేసి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, డా.కె.వీరయ్య, బైరోజు చంద్రశేఖర్, నాగవరం బలరాం, అమరనాథ్, వాకిటి శ్రీధర్, పోతుల రాము, డీఈవో గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, జూన్9, ప్రభాతవార్త:** జూన్ 11న జరిగే గ్రూప్ 1 పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రూప్ 1 పరీక్షలు రాసేందుకు వనపర్తి జిల్లాకు 4343 మంది అభ్యర్థులను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని వసతులు కలిగిన 14 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 4 రూట్లుగా రూపొందించుకొని ప్రశ్నాపత్రాలు సమయానికి చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష ఉంటుందని అందువల్ల అభ్యర్థులను పరీక్ష కేంద్రంలో ఉదయం 8:30 నుండి 10:15 వరకు అనుమతించడం జరుగుతుందన్నారు.10:15 తరువాత వచ్చే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని తెలిపారు. ఈ విషయాన్ని పరీక్షలు రాసే అభ్యర్థులు గుర్తించాలని తెలిపారు. పరీక్ష రోజున జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచడం,144 సెక్షన్ ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగు నీరు, ప్రథమ చికిత్స కిట్లు, మరుగుదొడ్లు, తదితర మౌలిక సదుపాయాలు ఉండే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో పద్మావతి అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## దేశంలో ఎక్కడా లేని విధంగా సైనిక్‌భవన్

- సైనిక సంక్షేమ భవనం ప్రారంభంలో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్9, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా మూడు అంతస్థుల్లో సకల సౌకర్యాలతో సైనిక భవన్‌ను మహబూబ్‌నగర్‌లో నిర్మించామని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లి పాలమూరు యూనివర్సిటీ సమీంపలో 1.75 కోట్లతో నిర్మించిన సైనిక సంక్షేమభవనాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాయిచూర్ హైవేను ఆనుకుని 8వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన సైనిక భవన్ ఇకపై మాజీ సైనికులకు సేవలందిస్తుందన్నారు. ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం, పాలీక్లినిక్, ఆర్మీ క్యాంటీన్ ఒకే చోట ఉండడం వల్ల అన్ని రకాల సేవలందుతాయన్నారు. మాజీ సైనికులకు ఇంటి స్థలాలు అందిస్తూ వారికి అండగా ఉంటామన్నారు.ఈ సందర్భంగా సైనిక సంక్షేమ శాఖడైరెక్టర్ కల్నల్ రమేశ్ కుమార్ మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమం కోసం మంత్రి ఎంతో గొప్పగా సహకరించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటిగ్రేటెడ్ సైనిక భవన్ నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ రవినాయక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్,ముడా చైర్మన్ వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి వనజ, బీఆర్ఎస్ నాయకులు గిరి, మాజీ సైనికులు సిబ్బందది పాల్గొన్నారు.



సైనిక భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## వెంకంపల్లి సర్పంచ్‌కు ఎమ్మెల్యే ఆల నివాళి

**దేవరకద్ర, జూన్ 09 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకంపల్లి గ్రామ సర్పంచ్ మురళీధర్‌రెడ్డికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. వెంకంపల్లి సర్పంచ్ మురళీధర్‌రెడ్డి గుండెపోటు కారణంగా గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆల వెంకంపల్లి గ్రామానికి వెళ్లి సర్పంచ్ మురళీధర్‌రెడ్డి పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ పేరూర్ లిఫ్ట్‌కు సర్పంచ్ మురళీధర్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన మృతి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి అన్నపూర్ణ శ్రీకాంత్, ఎంపిపి రమాశ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ మురళీధర్‌రెడ్డి పాడె మోస్తున్న ఎమ్మెల్యే ఆల

## రేషన్ బియ్యం పట్టివేత

**కెటిదొడ్డి, జూన్09 ప్రభాతవార్త:** మండల పరిధిలోశుక్రవారం తెల్లవారు జామున అక్రమంగా తరలిస్తున్న 18 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కెటిదొడ్డి పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై వి.వెంకటేష్ తెలిపిన ప్రకారం గట్టు నుంచి కర్ణాటక రాష్ట్రం రాయచూర్‌కు అనుమతులు లేకుండా రేషన్‌బియ్యం తరలిస్తుండగా కుచినెర్ల గ్రామశివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులుఒలేరో వాహనాన్ని ఆపి తనిఖీలుచేయగా 18 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంగుర్తించి వాహనాన్ని కెటిదొడ్డి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఓనర్ ఎరుకలి నర్సింహులు,డ్రైవర్ పరశురామ్‌లపైకేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వేతనాలు పెంచకపోతే సమ్మె తప్పదు

- ఎస్పీ కార్యాలయం ఎదుట ఏఐటియుసి, ఐఎఫ్‌టియు, జెఎసి ఆందోళన



**నారాయణపేటప్రతినిధి, జూన్09 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు మానస పుత్రిక మిషన్ భగీరథ పథకంలో పని చేస్తు న్న లైన్‌మెన్ ఆపరేటర్స్, మెకానికల్,ఎలక్ట్రీషన్, వాల్ ఆపరేటర్స్, వాచ్ మెన్, ఫిట్టర్ కార్మికుల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని ఏఐ టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం. నరసింహ ధ్వజమెత్తారు. మిషన్ భగీరథ పథ కంలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, మెరుపు సమ్మెలో అధి కారులు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తాగునీటి సరఫరా ఎస్సీ కార్యాలయం ఎదుట ఏఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో భగీరథ కార్మికులు నిరసన ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు జెఎసి కో కన్వీనర్ ఏజి భుట్టో అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం. నరసింహ మాట్లాడుతూ ఇంటింటికి నల్ల నీళ్లు ఇస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తాగునీరు అందించే మిషన్ భగీరథ పథకంలో కార్మికులు కనీస వేతనాలకు నోచుకోక వెట్టి చాకిరికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలే కడుపులతో కార్మికులు అలమటిస్తూ ప్రభుత్వ గొప్ప సంకల్పానికి కార్మికుల శ్రమ చెమటను నీరుగా మార్చి అందిస్తున్న మిషన్ భగీరథ కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తుందని మండపడ్డారు. అత్యంత ముఖ్యమైన మిషన్ భగీరథ పథకాన్ని మెగా కంపెన లాంటి ఏజెన్సీలకు అప్పజెప్పడం విడ్డూరమన్నారు. మెగ ఏజెన్సీ కనీస వేతనాలు అమలు చేయకుండా ఎస్ఎస్ఆర్ ప్రకారం అంటూ కార్మికుల పొట్ట కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం కిందికి వచ్చే జిఓ నంబర్ 107 అమలు చేస్తామనడం కార్మికులను మోసం చేయడం అన్నారు. ప్రభుత్వం తక్షణమే జిఓ నంబర్ 11 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి సూర్యం మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు తక్షణమే పెంచకపోతే రాష్ట్ర వ్యాప్త సమ్మె తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మిషన్ భగీరథ కార్మికులు తమ న్యాయమైన సమస్యల సాధన కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు మెరుపు సమ్మెకు దిగిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్, లేబర్ డిప్యూటి కమిషనర్, ఎస్సీ, ఇతర అధికారుల సమక్షంలో మెగా కంపెనీ యాజమాన్యం వేతనాలు పెంచుతామని ఇతర అనేక డిమాండ్ల సాధనకై దశల వారిగా పరిష్కరిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చిన నేటికి నెరవేర్చకపోవడం కార్మికులను దగా చేయడం కాదా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్ర ఆంధ్రప్రదేశ్‌లో జిఓ నం. 11 ప్రకారం అక్కడి తాగునీటి పథకం కింద పనిచేసే కార్మికులకు వేనాలు అందిస్తున్న మిగులు రాష్ట్రం బంగారు రాష్ట్రంగా చెప్పుకుంటున్న తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. రాష్ట్రంలో దాదాపు 16 వేల మంది కార్మికులు వివిధ కేటగిరిలో పని చేస్తున్నారని నమ్ముకుని వందలాది కుటుంబాలు జీవిస్తున్నాయని ప్రభుత్వానికి గొప్ప పేరు చేస్తున్న మిషన్ భగీరథ పథకం కార్మికులపై వివక్ష విడనాడి తక్షణమే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మాకం రామ్మోహన్, ఏఐటియుసి డిప్యూటి జనరల్‌సెక్రెటరీ పి.సురేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర కోశాధికారి వెంకటేష్, మిషన్ భగీరథ కార్మిక సంఘాల నేతలు, జెఎసి కన్వీనర్ రాము, భుట్టో, మహేష్,రఘు,సుదర్శన్‌గౌడ్, కుమార్, రాము,ప్రమోద్‌రెడ్డి, సత్యం, రాజు, ప్రకాష్, శ్యామ్,శ్రీనివాస్, దశరథం,పురుషోత్తంలతో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం

**ఉట్కూర్, జూన్ 09 ప్రభాతవార్త:** ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. శుక్రవారం సమీప గ్రామం లక్ష్మిపల్లిలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత తెలియజేసేలా కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించడం జరిగింది. సకల సౌకర్యాలు, అనుభవజ్ఞులు కలిగిన ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని వారికి సాధారణ విద్యతో పాటు ఎన్ఎంఎంఎస్ వంటి పోటీ పరీక్షల్లో కూడా సత్తా చాటేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, లక్ష్మిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు సలాం, శ్రీనివాస్, నర్సింహులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సంక్షేమ పథకాలతోనే ఆర్థిక అభివృద్ధి

- ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాం : మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 09 ప్రభాతవార్త:** పేద ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకుగాను ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దోహదపడ్డాయని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసి తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి,జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వనజమ్మ, మక్తల్, మాగనూరు, కృష్ణ, నర్వ, ఉట్కూర్ మండలాలకు చెందిన ఎంపిపిలు, జడ్పీటిసిలు, తహసిల్దార్‌లు,ఎంపిడిఓలు పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి సంక్షేమ పథకాలపై నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన తెలంగాణను అభివృద్ధి సాధించేందుకుగాను ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవడానికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడని, రాష్ట్రంలో సాధించిందని అభివృద్ధి ఫలాలు అర్హత కలిగిన ఇంటిని ఎంపికచేసే దిశగా ప్రభుత్వ యంత్రాంగంపని చేస్తుందని ఆయన అన్నారు.ఆడబిడ్డ పెళ్లి చేసుకున్న ఆర్థికంగా చితికి పోకుండా ఉండేందుకును కళ్యాణలక్ష్మి వెనుకబడిన వర్గాల పిల్లల చదువుకోవడానికి సంక్షేమ హాస్టల్లో ఉచితంగా కల్పిస్తున్నదని, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి వైద్య ఆరోగ్యము అందించాలన్న ఉద్దేశంతో గ్రామీణ వైద్య పథకం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని, దళితబంధు పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తున్నామని వెనుకబడిన బిసి వర్గాలకు ఇటీవల ప్రవేశపెట్టిన పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, గొల్ల కురుమలకు ఒక్కరికి యూనిట్ 25 గొర్రెల చొప్పున దాదాపు లక్షలపైన గొర్రెలను అందజేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం గుండా పారుతున్న జీవనదులను సాగునీటిని ఉపయోగించుకునేందుకు రిజర్వాయర్లను, ప్రాజెక్టులను నిర్మించి ఒక్క మక్తల్ నియోజకవర్గంలోని సంవత్సరానికి రెండు లక్షల ఎకరాలు సాగుబడులోకి తెచ్చామన్నారు. రైతు సాగుబడికి పెట్టుబడిగా అప్పులు చేయకుండా రైతుబంధు పథకం ద్వారా రైతులను ఆదుకుంటున్నామని ఉచిత విత్తనాలు,సబ్సిడితో ఎరువులు అందించడం, పండించిన పంటకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటున్నామన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన పథకాలను ఇతర రాష్ట్రాల వారు అనుసరించడం కెసిఆర్ గొప్పతనం అన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం



IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.P.NO.711 OF 2022

BETWEEN:
P.VENKATA NARSAMMA ...PETITIONER
AND
BNR ROAD LINES And others .. RESPONDENTS

To
R-1 BNR Road Lines, Rep by its Proprietor Nallavoi Yadi Reddy, # H.No.8 & 11, Opp: Vishwas Hospital, New Maruthinagar, Champapet, Saroornagar, Ranga Reddy District - 501 510. (Regd.Owner of Lorry bearing No.AP 29 TB 9378)
R-3 Gajji Manyam Konda, S/o Savaraiah, Aged about 28 years, Occ: Driver, R/o H.No.3-55/1, Mahammed Hussainpally Village, Ghanpur Mandal, Mahaboobnagar District. (Driver of Lorry bearing No.AP 29 TB 9378)

The Petitioner herein had filed the O.P. claiming compensation under Section 166 of the A.P.M.V.Act, 1988 and Rule 457/1B of A.P.M.V.Rules, 1989 against you and others. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above O.P. and the matter is posted to 22.06.2023 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- A.NARENDAR REDDY
Advocate,
H.No.11-21-1127/A NTR Nagar,
L.B.Nagar, Ranga Reddy District.
Phone: 9866832072